# వెన్ను నడుము నొప్పితో నడవలేని రోగికి యశోదా హాస్పిటల్లో అరుదైన అధునాతన మైక్రోస్కోప్ శస్త్ర చికిత్స

**మిర్యాలగూడ నవభూమి జూలై 22:** వెన్ను నొప్పితో బాధ పడుతున్న మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీరియస్ రోగి గోన సరితకు మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యబృందం అరుదైన అధునాతన మైక్రోస్కోప్ శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన విషయం రోగి ప్రత్యక్షంగా మంగళవారం స్థానిక లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. విపరీతమైన వెన్ను, నడుము నొప్పి, నడవలేని స్థితికి చేరుకున్న ఆమె మే నెలలో యశోదా ఆసుపత్రికి వెళ్లగా అక్కడ అన్ని పరీక్షలు జరిగాక వెన్నునరంపై కణితి పెరిగి బాధకు కారణమైందని డాక్టర్ శ్రీనివాస్ బోట్ల వివరించారు, సర్జరీ తప్పని సరన్నారు. దీంతో ఆమె అంగీకరించడంతో వెంటనే ఆమెకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను డాక్టర్స్ నిర్వహించి విజయం సాధించారు. అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సను అధునాతన మైక్రోస్కోప్ ద్వారా కణితిని తొలగించారు. శస్త్ర చికిత్స తర్వాత న్యూరో ఐసియు, ఫిజియోథెరపీ ద్వారా తిరిగి నడవగలిగే స్థితికి తీసుకు వచ్చారని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళల ఆరోగ్య చరిత్రలో ఆదర్శ విజయంగా డాక్టర్ శ్రీనివాస్ బోట్ల తెలిపారు. మలక్ పేట యశోద హాస్పిటల్ న్యూరో, అత్యవసర వైద్యంలో ముందుంటుందని తెలిపారు. ఆమెకు శస్త్ర చికిత్స హెల్త్ ఇన్సూరెన్స్ ఉండటం ఆర్థిక భారం తగ్గిందని ఆయన తెలిపారు. సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర ఉన్నారు.



# యూరియా తదితర ఎరువుల ఎమ్మార్పీ కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ అమిత్





**మిర్యాలగూడ నవభూమి, జూలై 22:** యూరియా తదితర రసాయన ఎరువులు ప్రభుత్వ కనీస రిటైల్ ధర(ఎమ్మార్పీ) కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్ల గొండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరంఓ ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘం నిర్వాహకులు స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్ తప్పకుండా నమోదు చేయాలని రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని రైతులకు యూరియాను ఇవ్వాలని కోరారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని యూరియా సరిపోను ఉందనియూరియా గురించి ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. ఆయన వెం మిర్యాలగూడ మండల వ్యవసాయ శాఖ పఅధికారి, ఇన్చార్జి ఎడిఎ డి.సైదానాయక్, మిర్యాలగూడ తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు నడిపి బీభత్సం




**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 22** మద్యం మత్తులో యువకులు కారు నడిపి బీభత్సం సృష్టించి ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకులను ఢీ కొట్టిన సంఘటన పురపాలక కేంద్రంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్పూర్ మెట్టుకు చెందిన ఉడతలలోకేష్ అనే వ్యక్తి సోమవారం రాత్రి తన స్నేహితులతో కలిసి స్కోడా కార్లో మద్యం తాగుకుంటూ వచ్చి పోచంపల్లి ఏకేఎల్‌బి కాంప్లెక్స్ పక్కనున్న సూరపల్లి భూషణ్ ఇంటి ముందు ఆగి ఉన్న బైకులను అతివేగంగా కారుతో వచ్చి డి కొట్టాడు. దీంతో అక్కడ ఉన్న రెండు బైకులతో పాటు ఒక స్కూటీ పూర్తిగా దెబ్బతిన్నాయి. పెద్ద శబ్దం రావడంతో ఇంటి ముందు ఏం జరిగిందని ఒక్కసారి అందరూ బయటికి వచ్చి చూసేసరికి కారు వచ్చి ఢీకొట్టడంతో మూడు బైకులు పూర్తిగా పాడై ఉన్నాయి. కారు నడుపుకుంటూ వచ్చిన ఉడతల లోకేషన్ సూరపల్లి భూషణ్ ఇదేమి పని అడిగే అడగగానే మద్యం మత్తులో యువకులు సూరపల్లి భూషణ్ను అసభ్యంగా తిడుతూ గొడవ సృష్టించారు. ఈ నేపథ్యంలో వెంటనే సురేపల్లి భూషణ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. కాగా ఈ నేపధ్యంలో పక్కనే ఉన్న హై టెన్షన్ కరెంటు స్తంభం ఉండగా తృటిలోనే పెన్ను తప్పిందని స్థానికులు అంటున్నారు. మద్యం మత్తులో ఎలాంటి బీభత్సం సృష్టించిన వ్యక్తులను కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి యస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



**మహబూబాబాద్ టౌన్, జూలై 22, నవభూమి ప్రతినిధి:** 2025%-%26 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించదలచిన షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థుల కోసం చేపట్టిన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నరసింహస్వామి తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన విద్యార్థులకు అత్యధికంగా రూ.20 లక్షల విద్యా సహాయం అందించనున్నట్లు తెలిపారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, న్యూజిలాండ్ దేశాల్లోని విశ్వవిద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చదవాలనుకునే విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా తెలంగాణకు చెందిన షెడ్యూల్డ్ కులానికి చెందినవారై ఉండాలి. వార్షిక కుటుంబ ఆదాయం రూ.5 లక్షలకు మించకూడదు. పోస్టు గ్రాడ్యుయేషన్‌లో ప్రవేశానికి అర్హత సాధించి ఉండాలి. టోఫల్, ఐఎల్టీఎస్, జీఆర్ఈ, జీమ్యాట్ పరీక్షలలో అర్హత సాధించి ఉండాలి. చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ కలిగి ఉండాలి. వీసా అర్హత కలిగి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయం నుండి ప్రవేశం పొందిన విద్యార్థి మాత్రమే అర్హుడు. ఒక్క కుటుంబానికి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. జిల్లాలోని అర్హులైన విద్యార్థులు 2025 జూలై 19 నుండి ఆగస్టు 31వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర విద్యా నిధుల ఈ-పాస్ వెబ్‌సైట్ [www.telangana.epass.cgg.gov.in](http://www.telangana.epass.cgg.gov.in) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

- కాంగ్రెస్‌లో చేరిన రెడ్డిపల్లి గ్రామ బీజేపీ నాయకులు
- కండువాకప్పి ఆహ్వానించిన భీమ్ భరత్
- స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధిస్తాం
- కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్



**చేవెళ్ల, జూలై 22, నవభూమి:** బిజెపి నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కాంతి రెడ్డి, వడ్డే ఆంజనేయులు, కుండే నారాయణతో పాటు కొందరు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే అనుకున్న లక్ష్యాలను చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తూ అభివృద్ధి ప్రగతివైపు దూసుకెళ్తుందని అన్నారు . ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం మీకు తప్పకుండా అండగా ఉంటుందని ఎవరు ఎన్ని చెప్పినా 10 సంవత్సరాలు ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్ , మడి వెంకట్ రెడ్డి ,రెడ్డిపల్లి దయానంద్, యాదయ్య, శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రను తిరిగి రాసిన

# భారతీయ ముస్లిం లెజెండ్స్



### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

**హిందూపురం-నవభూమి :** స్థానిక సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం సుప్రసిద్ధ సామాజిక సేవకుడు కవి రచయిత అయినటువంటి కల్లూరు ఉమర్ ఫారూక్ ఖాన్ సంకలనం చేసిన భారతీయ ముస్లిం లెజెండ్స్ పుస్తకం సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్ హిందూపురం నందు భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ,శ్రీ సత్యసాయి జిల్లారచయితల సంఘం ఆధ్వర్యంలో జాబిలి చాంద్ బాషా అధ్యక్షతన ప్రతిష్టాత్మ కంగా జరిగింది .సుప్రీం కోర్ట్ మాజీ న్యాయ మూర్తి జస్టిస్ గోపాల్ గౌడ్ పుస్తకాన్ని ఆవిష్కరించగా తొలి ప్రతిని స్వాతంత్ర సమరయోధులు శ్రీ మెళవాయి గోవిందు రెడ్డికి అందజేసారు. ఉమర్ ఫారూక్ ఖాన్ మాతృ మూర్తికి పుస్తకాన్ని అంకితం ఇచ్చారు సుప్రీం కోర్ట్ మాజీ న్యాయ మూర్తి మాట్లాడుతూ భారత దేశం కోసం తన ప్రాణాన్ని ,తమ జీవితాన్ని అంకితం చేసినటువంటి ఎంతోమంది ముస్లిం సాతంత్ర్య పోరాట యోధులు ముస్లిం సామాజిక కార్యకర్తలు, ముస్లిం రచయితలు,ముస్లిం సాహితీకారులు అందరి జీవిత విశేషాలతో దాదాపుగా దశాబ్ద కాలం పాటు కృషిచేసి ఇలాగ 150 మంది ముస్లిం లెజెండ్స్‌ను పుస్తక రూపంలో సంకలనం చేయడం చాలా గొప్ప తనం అని గౌడ్ అన్నారు. మన చరిత్రలో మన పూర్వీకుల చరిత్రలో మనం భారతదేశపు పూర్వ వైభవం మన స్వతంత్ర పోరాట తత్వాన్ని నేటి తరం మర్చిపోతున్నటువంటి ఈ తరుణంలో ఇలాంటి పుస్తకాలు విరివిగా రావడం చాలా గర్వకారణం. ఇది భావితారాలకు ఎంతో ఉపయోగకరమైనది గంతాపథంగా చెప్పగలను అని అన్నారు. ఇంతటి గొప్ప పుస్తకాన్ని నేను చాలా ఇష్టంగా చాలా గర్వంగా ఆవిష్కరిస్తున్నానని కొనియాడారు ఈ పుస్తకానికి ముందుమాట నేను రాస్తూ ఈ పుస్తకం విలువలను ఒకసారి తిరిగి చూసినప్పుడు నాకు తెలిసింది ముస్లిమ్స్ అనేవారు ఎంత ఇదిగా భారతదేశం స్వతంత్రం కోసం భారతదేశ అభివృద్ధి కోసం భారతదేశ సంక్షేమ కోసం పాటుపడారు నాకు అవగాహనమైంది. అలాగే ముందు తరం వారు కూడా చదివి భారత దేశంలో ఉన్నటువంటి ముస్లింల పాత్రని తెలుసుకోవాల్సిందిగా వారు అందరికీ ఈపుస్తకాలని అంపివ్వాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశ సోదర తత్వానికి భారతదేశ సుసంపన్నతను, భారతదేశ ఖ్యాతిని పెపొందించే ఇలాంటి పుస్తకాలు ఇంకా ఇంకా మరిన్ని వెలువడాలి అని అన్నారు. ఆంధ్రప్రభ ఎడిటర్ వైయస్సార్ శర్మ మాట్లాడుతూ ఇలాంటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని .ఇలాంటి పుస్తకాలను మేము మా పత్రిక ద్వారా ప్రోత్సహిస్తాం . ఇందులో భారతదేశంలో గొప్పతనం భారతదేశంలో కోసం భారతదేశ అభివృద్ధి కోసం పాటు ముస్లింలకు పాత్ర చూసి ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని అ విశిష్టతగా విచ్చేసిన గజల్ శ్రీనివాస్ భారతదేశం అంటే నాకెంతో మక్కువ ఇంతవరకు 150 భాషల్లో నేను పాటలు పాడాను అని ఎన్ని పాటలు పాడినా ఇంకా ఇంకా ఏదో చేయాలనే తపన నాకు ఉంది అని అలాంటి తపన నేడు ఈసభలో తీరిందని అన్నారు, ఈ పుస్తకంలో ముస్లింల పాత్ర గురించి నాటి స్వాతంత్ర్య పోరాటం గురించి చాలా చక్కగా వివరించారని ఇలాంటి పుస్తకాలు మరిన్ని రావాలని శ్రీనివాస్ తెలియజేశారు ఆంధ్ర ప్రభ ఎడిటర్ .వైయస్సార్ శర్మ కళారత్న బిక్కి కృష్ణ మాట్లాడుతూ నేటి సమాజం లో కనుమరుగవుతున్న ముస్లింల చరిత్రను వెలికితిసి ఇలా పుస్తక రూపంలో తేవడం నేటి కాలానికి అత్యవసరం అని కొనియాడారు. జల్లి విద్యాధర్ రావు ఐఆర్ఎస్ . డాక్టర్ ఉమర్ అలీషా శ్రీ సయ్యద్ నశీర్ అహ్మద్ ,కవి కరీముల్లా,మహమ్మద్ ఉస్మాన్ ఖాన్,అనంత రాముడు , కె.వి మహేష్ , డి రమేష్ తదితరులు ఈ సభకు హాజరయ్యారు. ఆవిష్కరిస్తున్నారు ఈ సందర్భంగా 50 మంది సామాజిక సేవకులకు 50మంది సాహితీ వేత్తలకు భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ సాహితీ సామాజికసేవ పురస్కారాలు అంజేసారు.

### జూలై 23న పాఠశాలలు,జూనియర్ కళాశాలల బంద్‌ను

# విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**సిరిసిల్ల జిల్లా 22 నవభూమి బ్యూరో :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23 వ తేదీన తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలల , జూనియర్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలనీ అన్నారు గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది, గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని, నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నారన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ, ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారాని అన్నారు ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని మాట్లాడుతున్నరని అన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ,ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో %వాళీ×% జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కదరీ శివ, నాయకులు జశ్వంత్, సుశాంత్ ,సాయి శివ, శ్రేయాన్, సాజిద్ , ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.




# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్చుతానందన్ మృతికి నివాళి




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 22:** కేరళ ముఖ్యమంత్రి అచ్చుతానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి చెందిన నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి హాజరై నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతానంద కామ్రేడ్ గా సిపిఎం పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాడని ఆయన తెలిపారు. పెట్టుబడి దారి వ్యవస్థ వ్యతిరేకంగా ఎన్నో విజయాలు సాధించిన ఆయన అన్నారు. ముఖ్యమంత్రిగా పాలన ఎంతో దక్షతగా అచ్యుతానందనని ఆయన స్ఫూర్తి మరువలేనిదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులకు కోట అశోక్ ,పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, వెంకటేష్, తదితరులున్నారు.

# జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగ ర్యాలీ



**సిరిసిల్ల జూలై 22 నవభూమి బ్యూరో:** జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఒక గొప్ప తిరంగ ర్యాలీని నిర్వహించింది, విద్యార్థులు మరియు స్థానిక సమాజంలో దేశభక్తి మరియు జాతీయ గర్వాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ఐక్యత మరియు సమగ్రతకు ప్రతీకగా 300 మీటర్ల భారీ జాతీయ జెండా ప్రదర్శించబడింది. భారతదేశ గొప్ప వారసత్వం మరియు విలువలను ప్రాతినిధ్యం వహించడంలో దాని ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ ప్రిన్సిపాల్ పల్లె రాజు రెడ్డి జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ ర్యాలీలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు, బాధ్యత మరియు పౌరసత్వాన్ని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం జాతీయ జెండా చరిత్ర మరియు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు మరియు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడం, భారతదేశ జాతీయ చిహ్నాల పట్ల లోతైన ప్రశంసలను పెంపొందించడం లక్ష్యంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యొక్క తిరంగ ర్యాలీ దేశభక్తిని మరియు జాతీయ చిహ్నాల గురించి అవగాహనను విజయవంతంగా ప్రోత్సహించింది, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి ప్రేరణనిచ్చింది. దీనిలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల పాల్గొన్నారు అని పాఠశాల కరెస్పాండంట్ పల్లె రాజు రెడ్డి తెలిపారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం - రాధిక జైస్వాల్




**సిరిసిల్ల జులై 22 నవభూమి బ్యూరో** మధ్యవర్తిత్వం (మెడియేషన్) ద్వారా వివిధ పౌర మరియు కుటుంబ సంబంధిత వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడమే లక్ష్యంగా మధ్యవర్తిత్వం కార్యక్రమం (మెడియేషన్ ఫర్ ది నేషనల్ కాంపెయిన్) నిర్వహించబడుతోందని సీనియర్ సివిల్ జడ్జి - కం - జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు.. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజన్న సిరిసిల్ల అధ్యక్షురాలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి. పి. నీరజ సూచనల మేరకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమం కోసం సిరిసిల్ల మరియు వేములవాడ ఆసక్తిగల న్యాయవాదుల జాబితాను గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ కు పంపడం జరిగిందని కార్యదర్శి రాధిక జైస్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే కోర్టులో నడిచే ఖర్చు, సమయం మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. ఇరు పక్షాల సమ్మతితో నిపుణుల ద్వారా సమస్య పరిష్కారం పొందే అవకాశమిది అని అన్నారు. ఈ మధ్యవర్తిత్వం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లాలోని కక్షిదారులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుడు కమ్మల విజయధర్మ ముందస్తు అరెస్టు



**జన్నారం, నవభూమి :-** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ చలో గన్ పార్క్ పిలుపు మేరకు ఉదయం 6.30 మంగళవారం తెలంగాణ ఉద్యమ కారుడు కమ్మల విజయ్ ధర్మని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం విడుదల చేశారు. ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. ఒక కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని విజయ్ ధర్మ కోరారు.

www.navabhoomi.in
7 హైదరాబాద్ బుధవారం 23, జులై,2025

# ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు:ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**తులేకలాన్ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



**ఇబ్రహీంపట్నం, జులై 22 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్ గ్రామంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రూ. 40 లక్షల సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, అంగన్వాడి కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలో ప్రజా పాలన ఆరంభమైన నాటి నుండి గతంలో ఎన్నడూ లేనంతగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడం తమ కర్తవ్యమని గుర్తు చేస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఆపడం లేదని చెప్పారు. అభివృద్ధిలో భాగంగా రూ. కోటి యాభై లక్షలను గ్రామానికి మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, అమృత సాగర్, తులేకలాన్ కాంగ్రెస్ నాయకులు శశాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాండు, అంజయ్య, కృష్ణ, మహేందర్, జంగయ్య, శివ, చింటూ రెడ్డి, శివ, సురవయ్య, రాజు, శంకర్, పాండు, తేజ, కిరణ్, విజయ్, రామ్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన రేణుక మాత

### అమ్మవారిని దర్శించుకున్న భక్తజనం



**మెదక్ నవభూమి ప్రతినిధి :**కొరిన కొరికలు తీర్చే కల్పవల్లి శ్రీ రేణుక మాత మంగళవారం భక్తులకు దర్శన మిచ్చారు. మెదక్ పట్టణంలోని పసు పులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక మాతకు అషాడమాసాన్ని పురస్కరించుకొని అమ్మవారిని వేద పండితులు వివిధ రకాల కూరగాయల తో అలంకరించారు. అలాగే ఆరేళ్ళ దామోదర్ గౌడ్ అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంత రం ఆలయ చైర్మన్ ఆరేళ్ళ విద్యా దర్ గౌడ్ ,కమిటీ సభ్యుల అధ్వర్యంలొ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం పట్టణంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హజరై అమ్మవారిని దర్శిం చుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలొ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం బాద్యులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**జన్నారం, నవభూమి:-** జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య కువైట్ దేశంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ వెడ్మ బొజ్జు పటేల్ గొర్రె శాంతయ్యతో మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కువైట్ దేశం నుండి మన దేశానికి రప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు, సయ్యద్ సమీర్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేత



**రామగిరి జులై 22 నవభూమి న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో జరుగుతున్న స్వర్గీయ శ్రీపాద స్మారక బస్ షెల్టర్ నిర్మాణానికి మెటీరియల్ అందజేసినట్లు దాసరి శివ తెలిపారు. కాసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ ఇటుకలను కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు సిమెంట్ బస్తాలను అందజేయగా దుద్దిల్ల కుటుంబం పై అభిమానంతో అందజేసినందుకు గాను వారికి ఈ సందర్భంగా దాసరి శివ ధన్యవాదాలు తెలిపారు.

## నేడు ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబురాలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూలై22:** బీనేడు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబురాలను ఘనంగా నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మహాలక్ష్మి పథకంలో జిల్లాకి సంబందించిన ఆర్టీసీ బస్లో 2.26 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని అందులో భాగంగానే బుధవారం సంబరాలను చేసుకోవడం జరుగునని తెలిపారు.ఈ ప్రయాణంతో 108.97 కోట్ల ఆదాయం ఆర్టీసీకి సమాకూరిందని.ఆర్టీసీలో మహిళలకుఉచితబస్సు ప్రయాణం2023 డిసెంబర్9 నుండి విజయవంతంగా అమలవుతున్నదని కలెక్టర్ తెలిపారు.ఈసందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ఘనంగా సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలసి నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 22:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రానికి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి బుధవారం ఉదయం 10:00 గంటలకు స్టేషన్ స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఘనపూర్ రిజర్వాయర్ కూడా ప్రధాన కాలువ ద్వారా పాలకుర్తి నియోజకవర్గ పంట పొలాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి నీటిని విడుదల చేయనున్నారు.

### ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై

# దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయండి

- మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిఎస్)



**మహబూబాబాద్ టౌన్ జూలై 22, నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పి ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని యుఎస్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళ వారం సాయంత్రం టిపిటిఎఫ్ జిల్లా కార్యాల యంలో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ పి ఎస్ నాయకులు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి సిద్దోజు కవిత మాట్లాడుతూ జూలై 24 న మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని,ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు.ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,317 జిఒ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివారించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు షేక్ యాకూబ్, బాలష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు , ఆరుద్ర వెంకటేశ్వర్లు , జి సంజీవ, తీగల రమేష్, ఎస్ రామలింగారెడ్డి, ఎం ప్రవీణ్ కుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు అందక సిబ్బంది వేతలు

- 4 నెలల వేతనాలు 5.20 లక్షల బకాయిలు
- పిఎఫ్ ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలి
- ఆసుపత్రి కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్ల ఆవేదన
- ఎమ్మెల్యే యాదయ్య మా సమస్యను పరిష్కరించాలి



**చేవెళ్ల, జూలై 22, నవభూమి :** చేవెళ్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు శానిటేషన్, పేటెంట్ కేర్ సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు లేక కుటుంబాల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధాన భూమిక శానిటేషన్ సిబ్బందిదే అయినా వారికి రావాల్సిన వేతనాలు సమయానికి రాక కుటుంబభారం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని అసుపత్రి పరిశుద్ధ కార్మికులు వారి వేతన వెళ్ళబోసుకుంటున్నారు. తమకు మూడు సంవత్సరాలుగా పీఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం కూడా కల్పించలేదని వెల్లడించారు. గత కాంట్రాక్టులో తమకు పీఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించిందని, కాని ఇప్పుడున్న వినాయక కాంట్రాక్టు యాజమాన్యం ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవటం ఆర్థికపరిస్థితులు భారంగా మారాయని గోడు వెళ్ళబోసుకున్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 13 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు వీరిలో 10 మంది మహిళా సిబ్బంది పనిచేస్తుండగా ముగ్గురు పురుషులు పనిచేస్తున్నారు. వీరికి ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాల్సి ఉండగా కొద్దిరోజుల క్రితం నాలుగు నెలల వేతనాలు చెల్లించింది. మిగతా నాలుగు నెల్లా పెండింగ్ వేతనాలు సుమారు 5.20 లక్షల పెండింగ్ వేతనాలు చెల్లించాల్సి ఉంది. వేతనాలు చెల్లించలేదని ఆస్పత్రి పారిశుద్ధ కార్మికులు గత కొన్ని రోజులు విధులను బహిష్కరించడంతో ఆస్పత్రి సూపరిండెంట్ డా.రాజేంద్రప్రసాద్ చొరవతో కాంటాక్ట్ యాజమాన్యం రెండు నెలల వేతనాలు చెల్లించడంతో పారిశుద్ధ కార్మికులు మళ్లీ విధులకు హాజరయ్యామని వారు తెలిపారు. చేవెళ్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చైర్మన్ గా ఉన్న స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆసుపత్రి సిబ్బంది సమస్యలను పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యే యాదయ్య సమస్యను పరిష్కరించే తమకు వేతనాలు అందేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి పారిశుద్ధ కార్మికులు అలివేలు, మల్లమ్మ, వినోద, జంగమ్మ, యాదమ్మ, బాలకృష్ణ, శ్రీకాంత్,శ్రీదేవి లు పాల్గొన్నారు.

# చలో గన్ పార్క్ కార్యక్రమంలో యాలాల







**చేవెళ్ల, జూలై 22, నవభూమి :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో గన్ పార్క్ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై అమరులైన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారుల త్యాగం చారిత్రకమని అన్నారు. రాష్ట్ర సాధనలో జీవితాలను కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు. అప్పుడు సమైక్య రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రోడ్డుమీదికి వచ్చామని, ఇప్పుడు అమరులైన ఉద్యమకారుల కోసం, ఉద్యమ కేసులు ఎదుర్కొంటున్న రాష్ట్ర ఉద్యమకారుల సంక్షేమం కోసం మరో ఉద్యమం చెయ్యడానికైనా సిద్దమేనని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమకారుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన ప్రభుత్వాలు ఉద్యమకారులను పట్టించుకోకపోవటం దుర్మార్గమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇందుకు అనుగుణంగా, ఒక కమిటీ వెంటనే ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. సంక్షేమ పథకాలులో 20 శాతం కోటా ఉద్యమకారులకి కేటాయించి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి యాలాల మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం షాబాద్ మండల అధ్యక్షులు జక్కని శివకుమార్ షాబాద్ మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మతిన్ ఆర్ లక్ష్మ జక్కని వినోదా ఎండి సికిందర్ సయ్యద్ గౌషా బేగం తదితరులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

### ఏఐయస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దినాకర్




**మెదక్ నవభూమిప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేస్తువామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ను జయప్రదం చేయాలని ఎఐయస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్, యస్ ఎఫ్ ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ లు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), ఎఐయస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 23 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థలకు బంద్కు పిలుపునిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యా వ్యవస్థలోని లోపాలను సరిచేయడానికి, విద్యార్థుల హక్కులను కాపాడటానికి ఈ బంద్ను జయప్రదం చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలను కోరుతున్నా మన్నారు.విద్యాశాఖ మంత్రిని నియామకం చేయాలనీ,గత ఏడాది కాలంగా విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల సమస్యలు పెరిగాయన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని,ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ, ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించే చట్టాన్ని అమలు చేయాలి డిమాండ్ చేశారు.స్కాలర్షిప్ల విడుదల, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్లను తక్షణం విడుదల చేయాలని పేర్కొన్నారు.విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, సరైన భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధ్యాయ నియామకాలు ఖాళీగా యం ఈ ఓ, డి ఈ ఓ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్లను అందించాలని కోరారు.

## నిరుపేద విద్యార్థికి మాజీ మంత్రి ఎర్రబెల్లి చేయూత



**పాలకుర్తి నవభూమి జూలై 22:** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద విద్యార్థి గాదెపాక దీవన్ కుమార్ తండ్రి శ్రీనివాస్,ఐఐటీలో ఉత్తమ ర్యాంక్ సాధించి హిమాచల్ ప్రదేశ్ లో సీట్ వచ్చిన సందర్భంగా,బీఆర్ఎస్ నేతరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మంగళవారం విద్యార్థిని సన్మానించి ఆర్థిక సహాయం చేసి ఉన్నత చదువుల కోసం ఎల్లవేళలా సహాయ సహకార చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి పరామర్శ



**పాలకుర్తి-నవభూమి:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన, ప్రముఖ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుడు బహుజన మేధావి ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఇంటికి వెళ్లి,చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.తను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని,సమాజంలో అట్టడుగు వర్గాల హక్కుల వికాసం కోసం ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సాగించిన కృషిని, కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే గౌరవం అని రాష్ట్ర మాజీ మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ భారత రాష్ట్ర సమితి మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- మండలంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం
- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ
- ప్రతి ఒక్కరు బాధ్యతలు మొక్కలు నాటాలి



**ఇబ్రహీంపట్నం, జులై 22 (నవభూమి ప్రతినిధి):** పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పునరుద్ఘాటించారు. యాచారం మండల పరిధిలోని గున్ గల్, చింతుల్ల, చౌదరపల్లి, మొండిగౌరెల్లి గ్రామాల్లో రూ. 94 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభించారు. గున్ గల్ రిజర్వ్ ఫారెస్ట్ అధికారులతో కలసి వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మండల కార్యాలయ కేంద్రంలో 49 మంది లబ్ధిదారులకు రూ. 49 లక్షల కళ్యాణి లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి గృహజ్యోతి, రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మాలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మొక్కలు ఉపయోగకరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి ఎమ్మార్వో అయ్యప్ప, డి ఈ వేణుమాధవ్ రావు, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ గజ్జి రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, మూడేడ్ల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ డైరెక్టర్ మస్కు నరసింహ, గులాం అక్బర్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, గిరమోని రవీందర్, అరవింద్ నాయక్, కొనింటి ఈశ్వర్, గౌర శ్రీశైలం, బుగ్గరాములు, కొమ్ము సురేష్, నాయిని నర్సిరెడ్డి, ఎట్టి లక్ష్మయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి, ఎడెల్లి యాదయ్య, గుర్రం రఘు మారెడ్డి, సంగెం రవి, ఎడెల్లి యాదమ్మ, మాజీ వార్డు సభ్యులు మొగిలి అంజమ్మ, వరికుప్పల సుధాకర్, మోటే శ్రీశైలం, నర్ర శ్రీశైలం, ఎంపీఓ శ్రీలత, పంచాయతీరాజ్ ఏఈ సూర్య వంశీ, వ్యవసాయ అధికారి రఘునాథ్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ కన్న నాయక్, సెక్షన్ ఆఫీసర్ నరసింహ, చంద్రశేఖర్, బీట్ ఆఫీసర్ జంగారావు, మహేందర్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.









## 31లోపు కాళేశ్వరం కమిషన్ నివేదిక

**హైదరాబాద్-నవభూమి:** కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణ లోపాలు, ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలుస్తోంది. కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ ఈ నెల 27న హైదరాబాద్‌కు రానున్నారు. వచ్చీరాగానే నివేదికకు తుదిరూపు ఇచ్చి.. రెండు, మూడు రోజుల్లోపు ప్రభుత్వానికి అందించ నున్నారు. ఈ నెల 29 నుంచి 31లోపు ఏ రోజైనా నివేదికను సమర్పించి, విచారణ ముగిసినట్లుగా పరిగణనలోకి తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాసి వెళ్లనున్నారు. దీంతో ఈ దఫా ఆయన పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం బ్యారేజీలపై గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్ వేయగా.. అదే ఏడాది ఏప్రిల్ నుంచి విచారణ ప్రారంభమైన విషయం తెలిసిందే. విచారణ ప్రక్రియలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మొత్తం 115 మంది కోర్టు విట్‌నెసలను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. మరోవైపు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణుల కమిటీ మూడు నెలల కిందటే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (వీఅండ్‌ఈ) కూడా విచారణ జరిపి.. పలువురు అధికారులపై క్రిమినల్ కేసులు, మరికొందరిపై శాఖాపరమైన చర్యలు, ఇంకొందరిపై సవరణ పెన్షన్ నిబంధనలు అనుసరించి, పెన్షన్‌లలో కోత విధించాలని సిఫారసు చేసింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా 38 మంది అధికారులకు షోకాజు నోటీసులు కూడా జారీ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో ముగ్గురు కీలక అధికారులపై ఆదాయానికి మించి ఆస్తుల కేసును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసింది. మాజీ ఈఎన్‌సీ(జనరల్) సి.మురళీధర్, గజ్వేల్ ఈఎన్‌సీ బి.హరిరామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) నూనె శ్రీధర్‌ల నివాసాల్లో సోదా లు నిర్వహించి, రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది.

## ఆరోగ్యవంతమైన గిరిజన తండాల ఏర్పాటే లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**సుంకిరెడ్డి రక్షిత తాగునీటి శుద్ధి కేంద్రాల సేవలు**

**రూ.3,00,000/- (3 లక్షలతో) మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం**

**వాటర్ ప్లాంట్ ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**కల్వకుర్తి,వెల్దండ జూలై 20,నవ భూమి న్యూస్:**-వెల్దండ మండలం గానుగట్టు తండాలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు..ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 3,00,000/-(మూడు లక్షలతో) నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ...వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని,చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని,నియోజకవర్గంలో చాలా తండాల్లో ఈ సమస్య నా దృష్టికి రావడం జరిగిందని,నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని అందించి,ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందనితెలియజేశారు. నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా గానుగట్టు తండాలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గత పర్యటనలో రూ.ఐదు లక్షల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి సహకారంఅందించారని,ఆరోజు మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు మూడు లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా దాహార్తి తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోవైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ పత్యానాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్,స్థానిక నాయకులు లోక్య, భక్య,రాజు,బీక్య,పరమేష్, తరుణ్స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో వృధాగా పోతున్న తాగునీరు



**కల్వకుర్తి,జూలై 22,నవభూమి:**-న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి తాగునీరు వృధాగా పోతున్నట్లు స్థానికులు తెలిపారు. కొంతకాలంగా నీరు వృధాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోయారు.వాటర్ ట్యాంక్ పరిసరాలలో చెరువును తలపించే విధంగా మీరు చేరిందని పట్టణ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కల్వకుర్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పుస్తక పఠనం జ్ఞానాన్ని పెంచుతుంది: కల్వకుర్తి సీఐ నాగార్జున

**కల్వకుర్తి,జులై 22,నవభూమిన్యూస్:**-పుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం, మెరుగైన భాషా నైపుణ్యాలు,జ్ఞాపకశక్తి ఏకాగ్రత మెరుగుపడ తాయని అలాగే,ఒత్తిడి తగ్గి, జ్ఞానం పెరుగుతుందనికల్వకుర్తి సీఐ నాగార్జునఅన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నవ తెలంగాణ దిన పత్రిక వారు ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన షాప్‌ను ఎస్ఐ మాధవరెడ్డితో కలిసి సందర్శించారు.పలు పుస్తకాలను చూశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధిసంక్షేమపథకాలఅమల్లో

# కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి జూలై(22)** బీరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి,పొన్నం.ప్రభాకర్,కొండా.సురేఖఅడ్లూరి.లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళ వారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, విభాగ అధిపతులతో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌తో ప్రగతిని సమీక్షించారు.జనగామ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్,సంబధిత అధికారులతో కలిసి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన,మౌలికవసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు.రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు,అధికారులు నిర్విరామంగా కృషి చేయాలనితెలిపారు.ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసారథ్యంలోఈప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్యపాత్రను పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగుచర్యలు తీసుకోవాలని,దానికి ఆగుణంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించు కోవాలని మంత్రులు స్పష్టం చేశారు.సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా సాంఘిక,ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలోని ఒకరోజు అధికారులందరూ ఆహాస్టళ్లలోనే బస చేయాలని కలెక్టర్లనుమంత్రులు ఆదేశించారు.ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు.ఈసందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్లు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగాశానిటేషన్ చేపట్టాలని, అన్ని జిల్లాల్లో కోడి గ్రుడ్ల టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.మహాలక్ష్మిపథకంలో భాగంగా సుమారు200కోట్లమంది మహిళలు ఉచితబస్సుప్రయాణం చేశారని 97 బస్సు డిపోలు,321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వ హించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార,పౌర సంబంధాలశాఖమంత్రిపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగాపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరతలేకుండా కలెక్టర్లుతగుచర్యలుతీసుకోవాలనిఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలన్నారు. ఇసుక రవాణా విషయంలో లబ్ధి దారునికి ఎలాంటి భారం కలుగ కుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతివారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తామని మంత్రి అన్నారు.భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్క రించాలని కలెక్టర్లనుఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్రఅటవీ,పర్యావరణదేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారుఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుకను సూర్యాపేట నుండి తెప్పిస్తున్నామని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంతప్రాధాన్యతఇస్తున్నందున ఇసుకకొరతరాకుండాఉండేందుకు నల్గొండ జిల్లా నుండి కూడా ఇసుకనుకేటాయించాలనికోరారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్అధికారులతోసమీక్షిస్తూ జిల్లాకు కేటాయించిన 30లక్షల 50 వేల మొక్కల లక్ష్యాలను సాధించేందుకు వన మహోత్సవం కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టా లన్నారు.ఇంటింటికి ఆరుమొక్కల పంపిణీకార్యక్రమాన్నివేగవంతంగా చేపట్టాలన్నారు.వర్షాలు కురుస్తున్నందున వన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో చేపడుతూ అవగాహన పెంపొందించాలన్నారు.గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ హాస్పటల్లో ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటించాలన్నారు.అవెన్యూ ప్లాంటేషన్లో ఏర్పడిన గ్యాపులలో మొక్కలనునాటింపచేసిఖాళీలను భర్తీచేయాలన్నారు.రోజువారీగా నాటిన మొక్కల లక్ష్యాలను పోర్టల్లో నమోదు చేస్తూ నివేదిక రూపంలో ప్రతిరోజు అందజేయా లన్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపట్టాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ చేయాలన్నారు.నోటీసు బోర్డులను పరిశీలించి స్టాక్ను పర్యవేక్షించా లన్నారు.రిజిస్టర్లోఉన్ననమోదును పరిశీలిస్తూ స్టాక్ను అంచనా వేయాలన్నారు. ఎరువులు విత్తనాల కొరత రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లాపరిషత్ సిఈవో మాధురి షా, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని ఆర్డిఓ గోపిరామ్ కొమురయ్య, డి ఆర్ డి ఓ వసంత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మంత్రులు

### ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై

## దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయండి

◆ **ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పి ఎస్), మహబూబాబాద్ జిల్లా**



**మహబూబాబాద్‌టౌన్ జూలై 22, నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పిఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని యుఎస్ పిఎస్ మహబూబాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ పి ఎస్ నాయకులు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, టిపీటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి సిద్ధోజు కవిత మాట్లాడుతూ జూలై 24 న మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని,ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు.ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్‌జిఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు షేక్ యాకూబ్, బాలష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు , ఆరుద్ర వెంకటేశ్వర్లు , జి సంజీవ, తీగల రమేష్, ఎస్ రామలింగారెడ్డి, ఎం ప్రవీణ్ కుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్‌బండ్‌పై దాశరథి విగ్రహం


**సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి వెల్లడి**

**హైదరాబాద్-నవభూమి:** నిజాం నిరంకుశత్వాన్ని ధిక్కరించిన యోధుడి గా, తెలుగు సాహిత్యంలో కలకాలం నిలిచే సాహిత్యాన్ని సృజించిన మహా కవిగా జననీరాజనాలు అందుకున్న దాశరథి కృష్ణమాచార్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పనున్నట్లు తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం అప్పటి సీఎం కేసీఆర్ ఓ సభలో ఇదే హామీ ఇచ్చారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ట్యాంక్ బండ్ మీద లేదా నగరంలోని ఏదైనా ప్రధాన కూడలిలో దాశరథి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కుమార్తె ఇందిర పత్రికల ద్వారా పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై దాశరథి విగ్రహం ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ కూడా ప్రారంభించామని మంత్రి వెల్లడించడంతో సభలో హర్షాతిరేకాలు మిన్నంటాయి. విగ్రహ ఏర్పాటు కార్యాచరణలో భాగంగా హెచ్‌ఎండీఏకు లేఖ కూడా రాసినట్లు జూపల్లి వెల్లడించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్ర భారతిలో దాశరథి శత జయంతి ఉత్సవ సభ జరిగింది. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి, పొన్నం పాల్గొని తొలుత దాశరథి చిత్రపటానికి పుష్పాలతో నివాళు లర్పించారు. అనంతరం ప్రముఖ కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆయనకు శాలువా, జ్ఞాపికతో సన్మానించి, రూ.1,0116 నగదును అందజేశారు. అనంతరం జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలోని పన్నెండు వేల పైచిలుకు గ్రామ పంచాయతీల్లో దాశరథి సాహిత్యాన్ని అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

దాశరథి పేరు శాశ్వతంగా నిలిచేలా ఇంకా పలు కార్యక్రమాలు చేపట్టేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఈ విషయంలో మేధావులు, కవులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేగా ఏడాదికి తనకు వచ్చే రూ.5 కోట్ల నిధుల్లో రూ.2 కోట్లను గ్రంథాలయాలు, క్రీడాభివృద్ధికి ఖర్చు పెడుతున్నట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... పార్లమెంట్ వేదికగా తెలంగాణ సాధన కోసం పోరాడుతున్న రోజుల్లో దాశరథి కవిత్వం తనకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు. అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ సాహిత్య కృషిని పొన్నం ప్రశంసించారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, దాశరథి అవార్డు ఎంపిక కమిటీ సభ్యులు కవి యాకూబ్, ప్రజాకవి జయరాజ్, లోక కవి అందెశ్రీ, దాశరథి కుమార్తె ఇందిర, కుమారుడు లక్ష్మణ్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ దాశరథి పురస్కారం అందుకోవడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ఈ అవార్డు.. కవిగా తన బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన దాశరథి సాహిత్య పరిమళాలు వ్యాస సంకలనాన్ని, అలాగే బుధవారం నుంచి 29వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న దాశరథి సాహిత్య సప్తాహం ఆహ్వాన పత్రికను వక్తలు ఆవిష్కరించారు.



## ఆన్లైన్ ఆప్‌లో నమ్మి మోసపోవద్దు:సిఐ నాగార్జున



**కల్వకుర్తి,జులై 21,నవభూమిన్యూస్:**-ఆన్లైన్ యాప్లు నమ్మి ప్రజలు మోసపోవద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సోమవారం నిర్వహించిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఆన్లైన్ యాప్ లలో రుణాలు పొంది ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు.అదేవిధంగా అధిక వడ్డీకి ఆశపడితే నష్టపోయేది ప్రజలేనని సూచించారు.ఈ ప్రాంతంలో వందల కోట్ల రూపాయలను కొంతమంది మోసపోయారని గుర్తు చేశారు.

### చెట్ల నరికివేత పై ఫీల్డ్ అసిస్టెంట్ వివరణ: ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ జీడిపల్లి

"జీడిపల్లి గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన చెట్ల నరికివేతకు తనకు ఎలాంటి సంబంధం లేదని,తనకు చెట్ల నరికివేత పై సమాచారం కూడా లేదని జీడిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ మీడియా తెలిపారు, చెట్ల నరికివేత విషయం తన దృష్టికి రాలేదని,తక్షణమే విచారణ చేపట్టి చెట్లు నరక వేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్ తెలిపారు.

## పలు గ్రామాల్లో గ్రామ సభలు





**పాలకవీడు జూలై 22 ప్రతినిధి:** సూర్యాపేట జిల్లాలోని పాలక వీడు మండలం కోమటికుంట, జాన్ పహాడ్, చెరువు తండా, శూన్య పహాడ్, జాన్ పహాడ్ దర్గా (కెల్మట్ తండా) గ్రామ పంచాయతీలలో ప్రధాన మంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్‌కి సంబంధించిన గ్రామ సభలు నిర్వహించడం జరిగినది. ఫారెస్ట్ రైట్ యాక్ట్ పట్టా కలిగిన రైతులు సబ్సిడీ లోన్‌కి అప్లై చేసుకోవాలి అని తెలియజేయడం జరిగినది.

## నేడు విద్యాసంస్థల బంద్

**హైదరాబాద్-నవభూమి:** విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం విద్యా సంస్థల బంద్ పాటించాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ, ఏఐడీఎస్ఓ, ఏఐఎస్‌బి, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐపీఎస్ యూ తదితర సంఘాల బాధ్యులు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని.. గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలని, పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యా శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. కాగా ఈ బంద్ పిలుపు నేపథ్యంలో బుధవారం తరగతులు ఉండవని.. పిల్లలను పంపించవద్దని పేర్కొంటూ ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలు మంగళవారం సాయంత్రమే తల్లిదండ్రులకు సందేశాలు పంపాయి. ఈఅంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం, కొన్ని స్కూళ్లకు సంబంధించి సందేశాలేవీ రాకపోవడంతో బుధవారం పిల్లలను బడికి, కాలేజీకి పంపాలా? వద్దా అని తల్లిదండ్రులు తర్జనభర్జనలో పడ్డారు.